ప్రజాశక్తి

ఆదివారం 20 నవంబర్ 2022 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కనీస మద్దతు ధరల చట్టం అవశ్యం

వ్యవసాయ సంక్షోభం - మద్దతు ధరల చట్టం - ప్రభుత్వ విధానాలుపై సదస్సులో వక్తలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

వ్యవసాయ రంగం సంక్షోభ పరిష్కారానికి కనీస మద్దతు ధరల చట్టం ఆవశ్యమని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య ఉద్ఘాటించారు. ఆలిండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 'వ్యవసాయ రంగ సంక్షోభం - మద్దతు ధరల చట్టం - ప్రభుత్వ విధానాలు' అంశంపై శనివారం రాష్ట్ర సదస్సు నిర్వహించారు. సదస్సుకు వి.కృష్ణయ్య అధ్యక్షత వహించగా ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ దావలే, ప్రధాన కార్యదర్శి హన్నన్ మొల్లా, సహాయ కార్యదర్శి విజూకృష్ణన్, కోశాధికారి కృష్ణప్రసాద్, సారంపల్లి మల్లారెడ్డి హాజరై ప్రసంగించారు. వివిధ పార్టీల నుండి ప్రముఖులు పాల్గొని మాట్లాడారు. వి.కృష్ణయ్య అధ్యక్షోపన్యాసం చేశారు. ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి తదితరులు హాజరయ్యారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు రూపొందించిన చట్టాలపై 13 నెలలు

2లో

సదస్సులో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, వేదికపై అశోక్ దావలే, హన్నన్‌మొల్లా తదితరులు

హాజరైన రైతులు, వివిధ సంఘాల నాయకులు

డిసెంబర్ నుండి రాజధాని గ్రామాల్లో
వాలంటీర్లతో పింఛను పంపిణీ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పేదలకు డిసెంబరు నుంచి గ్రామ వాలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేస్తామని సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమరావతిలో భూమి లేని నిరుపేదలకు ఇచ్చే పింఛను సొమ్ము రూ.2,500 ఇక మీద వాలంటీర్ల ద్వారా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ మేరకు ఈనెల 14న జీవో 886ను విడుదల చేసిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు అమరావతిలోని 29 గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు ప్రతినెలా రూ.2,500 చొప్పున పింఛన్‌దారులకు వారి బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేస్తున్నామని, నవంబరు పింఛన్ సొమ్మును డిసెంబరు ఒకటో తేదీన వాలంటీర్లే నేరుగా లబ్ధిదార్ల వద్దకెళ్లి అందిస్తామని తెలిపారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే
విజయవాడ సిఆర్‌డిఎ కార్యాలయం ముట్టడి

22న కలెక్టరేట్ వద్ద యుటిఎఫ్ ధర్నా

5లో

మీరెలా కలెక్టర్ అయ్యారు..

- 'కలెక్టర్‌తో ఒక్కరోజు'లో అడిగిన విద్యార్థులు
- ఉన్నతంగా స్థిరపడ్డంతోపాటు సామాజిక సేవా చేస్తామని ఆకాంక్ష
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పల్నాడు కలెక్టర్ భేటీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

తాము ఉన్నత లక్ష్యాలను సాధించడంతోపాటు సామాజిక సేవ చేయాలనే లక్ష్యమూ కలిగి ఉన్నామనే తమ ఆకాంక్షలను పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఎదుట ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వ్యక్త పరిచారు. 'ఎ డే విత్ కలెక్టర్' పేరుతో కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 9, 10 తరగతులకు చెందిన 50 విద్యార్థులతో కలెక్టర్ శివశంకర్ శనివారం ముచ్చటించారు. భవిష్యత్‌లో ఏమి కావాలనుకుంటున్నారని విద్యార్థులను కలెక్టర్ ప్రశ్నించగా డాక్టర్, లాయర్, ఇంజినీర్, ఐఎఎస్, ఐపిఎస్ తదితర రంగాల్లో రాణించాలని ఉందని విద్యార్థులు చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యలో ప్రతిభతో

2లో

విద్యార్థులతో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

రేపటి నుండి కౌలురైతు సంఘం రాష్ట్ర మహాసభ

- నేడు ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు
- ఏర్పాట్లలో శ్రేణులు నిమగ్నం - జెండాలు, తోరణాలతో అలంకరణ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

చిలకలూరిపేటలోని ఏలూరి సిద్ధయ్య విజ్ఞాన కేంద్రంలో జెండాలను సిద్ధం చేస్తున్న శ్రేణులు

వ్యవసాయను రక్షించుకుందాం.. దేశాన్ని కాపాడుకుందాం.. రైతుల్ని, కౌలురైతుల్ని బతికించుకుందాం.. అనే నినాదంతో కౌలురైతు సంఘం రాష్ట్ర తృతీయ మహాసభ సోమ, మంగళవారాల్లో పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం 5 గంటలకు స్థానిక కళా మందిర్ సెంటర్‌లో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో సాస్కృతిక ప్రదర్శన ఉంటుంది. నాటికలు, పాటలు, నృత్యాలు తదితర కళారూపాలను కళాకారులు ప్రదర్శించనున్నారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలు ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో సంఘం జెండాలు, తోరణాలు కడుతున్నారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు ఎన్ఆర్‌టి సెంటర్ నుండి భారీ ప్రదర్శన, అనతరం 5 గంటలకు కళామందిర్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తారు. ముఖ్యఅతిథిగా ఆలిండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) సహాయ కార్యదర్శి విజూ కృష్ణన్ హాజరవుతారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, కార్యదర్శి ఎం.హరిబాబు, ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.గోపాలరావు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు పాల్గొంటారు. అన్ని జిల్లాల నుండి హాజరయ్యే ప్రతినిధుల సభను ఎన్ఆర్‌టి సెంటర్‌లోని గ్రాండ్ వెంకటేశ్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తారు. ప్రతినిధులు, కౌలురైతులకు ఘన స్వాగతం పలికేందుకు కార్యకర్తలు ఏర్పాటు చేస్తుండగా నాయకులు ఎస్.లూథర్, పి.వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, ఎస్.ఆంజనేయులు నాయక్, ఎస్‌కె.సుభాని, రాజ్‌కుమార్, బి.శంకర్రావు, ఎం.విల్సన్, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మరోవైపు మహాసభల జయప్రదం కోసం జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా ముప్పాళ్ల మండలం మాదలలో ప్రచారం

2లో

మీరెలా కలెక్టర్ అయ్యారు..

(మొదటి పేజీ తరువాయి)

పాటు, నిరంతర పుస్తక పఠనం, అవసరమని, సృజనాత్మకత, నైపుణ్యతకు పదును పెట్టుకోవాలని సూచించారు. క్రీడలు, పోటీ పరీక్షలు పాల్గొనాలన్నారు. భౌతికశాస్త్రం, రసాయన శాస్త్ర, ఖగోళశాస్త్రం, గణితం తదితర అంశాల్లో ఎంతో మంది శాస్త్రవేత్తలు రాసిన విజ్ఞానం ఉందని, ఆ శాస్త్రీయ జ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలని చెప్పారు. ఈ సందర్భంగా 'మీరు కలెక్టర్ ఎలా అయ్యారు' అని పలువురు విద్యార్థులు కలెక్టర్‌ను అడగి తెలుసుకున్నారు. మీ స్ఫూర్తితో మేమూ రాణిస్తామని అన్నారు. కలెక్టర్ నేరుగా తమతో మాట్లాడ్డంపై విద్యార్థులు అమితమైన సంతోషం వ్యక్తం చేశారు. ఇకపై ప్రతి శనివారం ఒక్కో నియోజకవర్గం విద్యార్థులతో ఇదే విధంగా ముచ్చటిస్తానని కలెక్టర్ ప్రకటించారు.

కనీస మద్దతు ధరల చట్టం అవశ్యం

(మొదటి పేజీ తరువాయి)

పాటు జరిగిన రైతాంగ పోరాటం దేశానికి స్ఫూర్తిదాయకం అన్నారు. రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ధాన్యం విక్రయాలకు రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, రైతు భరోసా కేంద్రాల వల్ల రైతులకు ఒరుగుతోంది ఏమీ లేదని అన్నారు. రైతుల సమస్యలపై రైతు సంఘం నిత్యం పోరాడుతోందన్నారు. ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 13 నెలలు పాటు జరిగిన రైతాంగ పోరాటంలో ఎఐకెఎస్ కీలక భూమిక పోషించిందన్నారు. రైతులకు మద్దతు ధరలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నియమించిన స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు నియమించిన జయతి ఘోష్ కమిటీ సిఫార్సులు అమలుకు నోచలేదన్నారు. గతేడాది మిర్చికి తామర తెగులు సోకి రైతులకు అపార నష్టం వాటిల్లినా చాలామంది రైతులకు ఒక్క రూపాయి కూడా పరిహారం దక్కలేదని ఆవేదన వెలిబుచ్చారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వీరికి కంపెనీల నుంచి పరిహారం లభించడం లేదని అన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణ, పొడిగింపు, వరికపూడిశెల ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేయాలని రైతులు ఎంతో కాలంగా ఉద్యమిస్తున్నారని గుర్తు చేశారు. రైతు ఉద్యమాలన్నింటిలో తనతోపాటు పిడిఎఫ్ ఎమ్మెల్సీలంతా పాల్గొంటారని, రైతు పోరాటాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. అతిథులను వేదికపైకి ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ ఆహ్వానించగా కార్యదర్శి జొన్నా శివశంకర్ వందన సమర్పణ చేశారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాల్‌రావు, ఉపాధ్యక్షులు పాశం రామారావు, కోశాధికారి ములాకా శివసాంబిరెడ్డి గుంటూరు, పల్నాడు జిల్లాకు చెందిన వివిధ సంఘాల నాయకులు నర్రా వాసు, వేముల వెంకట్రావు, టి.రామారావు, ఏపూరి గోపాలరావు, ఈమని అప్పారావు, బైరగాని శ్రీనివాసరావు, వై.నేతాజి, వేల్చూరి నరసింహరావు, కాల్వ శ్రీధరరావు, పాటిబండ్ల కోటేశ్వరరావు, వై.రాధాకృష్ణ, కుర్రా హరిబాబు, బి.వీరాస్వామి, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వరావు, ఎం.వెంగళరెడ్డి, కిరణ్, టి.ప్రసాదరావు, కె.పూర్ణయ్య రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వికేంద్రీకరణతో అభివృద్ధి

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి- మాచర్ల

రాష్ట్ర సమగ్ర ప్రగతి, అభివృద్ధి కోసం మూడు రాజధానుల అంశాన్ని వైసిపి ప్రభుత్వం గట్టిగా విశ్వాసంలోకి తీసుకున్నట్లు ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి స్పష్టం చేశారు. వైసిపి పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వికేంద్రీకరణ నినాదంతో అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు రాయలసీమను పట్టించుకోకుండా రాజధాని అంశాన్ని ప్రక్కదారి పట్టించేందుకు జగన్‌మోహన్‌రెడ్డిని ఏకవచనంతో దూషించటం, ప్రజలను సైతం దద్దమ్మలని దుర్భాషలాడటం సిగ్గు చేటు అని ఆగ్రహం వక్తం చేశారు. మూడు రాజధానుల అంశంపై నిరసనకారులకు సమాధానం, స్పష్టత ఇవ్వలేని చంద్రబాబును 2024 ఎన్నికలలో ప్రజలు సాగనంపేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.

ఇందిరాగాంధీని ఘన నివాళి

ప్రజాశక్తి - విలేకర్ల యంత్రాంగం

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. మాచర్లలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ యనమల రామచంద్రారెడ్డి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించాడు. కార్యక్రమంలో నాయకులు జివి సత్యనారాయణ, తూము శ్రీనివాసరావు, గౌరి ప్రసాదు, కోటేశ్వరరావు పాల్గొన్నారు. సత్తెనపల్లిలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పలు వార్డులలో ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాలులర్పించారు. కార్యక్రమంలో పి.సి.సి.కార్యదర్శి వేదాద్రి పట్టణ అధ్యక్షులు , సీనియర్ న్యాయవాది డి.జ్ఞాన్ రాజ్ పాల్ తదితరులు పాల్గొన్నారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. తాడికొండ మండలం మోతడకలో ఏపీసిసి ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సత్తెనపల్లి రూరల్ మండలం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శాంతినికేతన్ జూనియర్ కాలేజీలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. తుళ్లూరులో గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

సత్తెనపల్లిలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంగళగిరిలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముప్పాళ్ల మండలంలో..

నాదెండ్ల మండలంలో..

నరసరావుపేటలో..

రేపటి నుండి కౌలురైతు సంఘం రాష్ట్ర మహాసభ

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ మాట్లాడారు. కె.సాంబశివరావు, ఎం.వెంకటరెడ్డి, జి.జాలయ్య, పి.సైదాఖాన్, సిహెచ్.నాగమల్లేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు. నరసరావుపేట మండలంలోని పాలపాడు, రావిపాడు, పమిడిపాడు, అగ్రహారం, ములకలూరు, యలమంద, పెదతురకపాలెం, కట్టుబడివారిపాలెం తదితర గ్రామాల్లో ఆటో ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు మాట్లాడారు. నాయకులు కె.నాగేశ్వరరావు, బి.బాలకోటయ్య, పుల్లారెడ్డి, చిన్న, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. నాదెండ్ల మండలంలో వాహన ప్రచారం నిర్వహించగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య మాట్లాడారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

ప్రపంచ టాయిలెట్ డే సందర్భంగా ర్యాలీ

ప్రజాశక్తి -మేడికొండూరు

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి ఒక్కరూ టాయిలెట్ నిర్మించుకోవాలని సర్పంచ్ కుంభ త్రివేణి పిలుపిచ్చారు. ప్రపంచ టాయిలెట్ డే సందర్భంగా మండలంలోని సిరిపురంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ త్రివేణి, పంచాయతీ కార్యదర్శి బందెల రమేష్ మాట్లాడారు. గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. గ్రామంలో పరిశు భ్రమైనటువంటి వాతావరణాన్ని కల్పించాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. త్వరలో పిల్లల కోసం మినీ పార్కులు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా ప్రజలందరూ కూడా టాయిలెట్స్‌ని నిర్మించుకున్న వాళ్లు వినియోగించాలని, లేనివాళ్ల పంచాయతీని సంప్రదిస్తే మరుగుదొడ్డి మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పరమేశ్వర రావు, శివయ్య, ఉప సర్పంచి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు

అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి -మంగళగిరి

అర్హులైన యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ యు. శారదాదేవి కోరారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంటిఎంసి పరిధిలో 18ఏళ్ల వయస్సు కలిగిన వారు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటరు జాబితా ప్రతి మూడు నెలలకోసారి అప్‌డేట్ అవుతుందని తెలిపారు. ఎన్‌విఎస్‌పి పోస్టల్ ద్వారా ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌తో ఓటరు నమోదు చేసుకోవచ్చని, అలాగే ఫాం-6బీ ద్వారా 100 శాతం ఓటర్ల ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపు అనంతరం డిసెంబరు 8వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ ఉంటుందని తెలిపారు. ఈనెల 19,20తేదీలతో పాటు డిసెంబరు 3,4తేదీల్లో (శని,ఆది వారాలు) వరకూ బూత్ లెవల్ అధికారులతో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ శారదాదేవి తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - మంగళగిరి

పట్నంలో వివిధ ప్రాంతాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను శనివారం అడిషనల్ కమిషనర్ కే.హేమమాలిని సందర్శించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో సూపర్‌వైజర్లు, బూత్ లెవల్ అధికారులు పనిచేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ కార్డు ఆధార్ అనుసంధానంతో పాటు, నకిలీ ఓట్లను గుర్తించి తొలగించాలని కోరారు. ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు.

నూతన తహశీల్దార్ భవనాన్నిసందర్శించిన ఆర్‌డిఓ

ప్రజాశక్తి-ఫిరంగిపురం :

స్థానిక మండలంలో నూతనంగా ప్రారంభించిన తహశీల్దార్ భవనాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం. భాస్కర్ రెడ్డి శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాడైపోయిన పాత బిల్డింగ్‌ను చూసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గుంటూరు నుండి గుంతకల్ వెళ్లే రైల్వే డబల్ లైన్‌ను, నుదురుపాడు గ్రామ సమీపంలో జరిగే పనులు వివరాలను తెలుసుకోని సంబంధిత అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట స్థానిక తహశీల్దార్ డి. పద్మనాభుడు ఉన్నారు.

తాడికొండలో పారిశుధ్య కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడికొండ

పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలని, విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ తాడికొండ పంచాయతీ పారిశుధ్య కార్మికులు శనివారం రిలే దీక్షలను ప్రారంభించారు. నెలలు గడిచినా తమకు జీతాలు అందక పలు ఇక్కట్లకు గురవుతున్నామని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. పలు దఫాలుగా చర్చల అనంతరం కొన్ని నెలలు మాత్రమే జీతాలు ఇచ్చారని పెండింగ్‌లో ఉన్న జీతాలను సర్పంచి తోకల సరోజినీ భర్త నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి సక్రమంగా చెల్లించటం లేదని అన్నారు. తమ సమస్యలను కలెక్టర్కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయగా నరసింహారావు తమపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.తమకు తక్కువ వేతనాలు చెల్లించారని హాజరు పుస్తకాన్ని బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దీక్షలకు సిపిఐ నాయకులు పచ్చల సాంబశివరావు, ముప్పాళ్ళ శివశంకరరావు, జీవి రాజు, షేక్ నాగుల మీరా మద్దతు తెలిపారు.

డిసెంబరు 13, 14 తేదీల్లో కెఎల్‌యులో బాలోత్సవం

ప్రజాశక్తి - తాడేపల్లి

డిసెంబరు 13, 14 తేదీల్లో వడ్డేశ్వరంలోని కెఎల్.యూనివర్సిటీలో మంగళగిరి-తాడేపల్లి బాలోత్సవం (మొదటి పిల్లల పండుగ) నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం అధ్యక్ష కార్యదర్శులు వివి.ప్రసాద్ (ప్రిన్సిపాల్ నిర్మల కళాశాల, మంగళగిరి), కె.శ్రీపతిరాయ్ (అసిస్టెంట్ ప్రొఫెసర్ కెఎల్.యూనివర్సిటీ) ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని హైస్కూల్స్‌లో డిసెంబరు 2 నుండి 6 వరకు ఫార్మెట్‌లో అసెస్‌మెంట్ పరీక్షలున్నందున, తేదీలను డిసెంబరు 13, 14 మార్చామని తెలిపారు. ఈ మార్పును తాడేపల్లి టౌన్, రూరల్, మంగళగిరి టౌన్, రూరల్, రాజధాని గ్రామాలు, తుళ్ళూరు మండలం, దుగ్గిరాల మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గమనించి జయప్రదం చేయాలని కోరారు. మారిన తేదీల టైమ్‌టేబుల్ ఇప్పటికే 100 పాఠశాలలకు అందజేయడం జరిగిందని చెప్పారు. మిగతా పాఠశాలలకు కూడా సోమ, మంగళవారాల్లో అందజేయబడతాయని చెప్పారు.

స్ఫూర్తిదాయకమైన పోరాటాలు

భారతదేశ చరిత్రలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వ్యవసాయ చట్టాలను రద్దు చేసిన చారిత్రక ఘటనకు ఏడాది పూర్తయింది. 2021 నవంబరు 19న మూడు వ్యవసాయ చట్టాలను కేంద్ర ఉపసంహరించుకుంది. 2020 నవంబరు 26 నుంచి ఢిల్లీ సరిహద్దులో జరిగిన రైతాంగ పోరాటాలకు తలొగ్గిన కేంద్రం ఈనిర్ణయం తీసుకుంది. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ ఉద్యమం నిర్వహించడంలో కీలక భూమిక పోషించిన అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) ఈ విజయోత్స కార్యక్రమాన్ని శనివారం గుంటూరులో నిర్వహించడం ఒక విశేషం. రెండు రోజుల పాటు అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలు స్థానిక బ్రాడీపేటలో జరుగుతున్నాయి. ఈ సభలో భవిష్యత్తు కార్యచరణ రూపొందించనున్నారు. రాబోయే కాలంలో చేపట్టాల్సిన పోరాటాలపై చర్చిస్తున్నారు. గుంటూరు నుంచి మరో జాతీయ ఉద్యమానికి పిలుపు ఇవ్వబోతున్నారు. అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వ్యవసాయరంగ సంక్షోభం, కనీసమద్ధతు ధర చట్టం, ప్రభుత్వ విధానాలపై రాష్ట్ర సెమినార్‌కు రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కూడా పాల్గొన్నారు. ఈసభలో 13 నెలల పాటు జరిగిన రైతాంగ పోరాటం, చట్టాల రద్దు పూర్వపరాలను ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ థావలే, హనన్ మొల్లా వివరించారు. ఢిల్లీ సరిహద్దులో స్ఫూర్తిదాయకమైన రైతాంగ పోరాటాలకు బిజెపి తప్ప అన్ని పార్టీలు మద్దతు పలికాయి. ఈ పోరాటాల ఫలితంగానే వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2021 నవంబరు 19న ప్రకటించారు. అయితే అదే రోజు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై మరో సారి పోరాటం ప్రారంభించాలని జాతీయ కౌన్సిల్ సమావేశం నిర్ణయించింది. కనీస మద్ధతు ధర ఉన్నా అమలు కాక గత కొనేళ్ల వరి,పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు ఉత్పత్తి వ్యయంకు ఒకటిన్నర రెట్లు కలిపి మద్ధతు ధర నిర్ణయించాల్సి ఉన్నా గత 8 ఏళ్లుగా బిజెపి ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోవడం లేదు. ఏటా క్వింటాలుకు రూ. 100 నుంచి రూ.150 వరకు పెంచినా అమలుకు నోచుకోవడం లేదు. మద్ధతు ధర కన్నా రూ.300 నుంచి రూ.450 వరకు తక్కువ ధరకే ధాన్యం కొంటున్న పరిస్థితులు గత మూడేళ్లుగా జిల్లాలో ఉత్పన్నం అవుతున్నాయి. గత ఏడాది వరకు పత్తి రైతుల పరిస్థితి ఇదే. అంతర్జాతీయ మార్కెట్‌లో వచ్చిన మార్పుల వల్ల పత్తి ధర భారీగాపెరిగింది. గతేడాది మద్ధతు ధరకన్నా క్వింటాలుకు రూ.2వేలవరకు అధికంగా కొనుగోలు చేశారు. వరి రైతుల పరిస్థితి అత్యంత దుర్భరంగా మారడం వల్ల ఈ ఏడాది వేలాది ఎకరాల్లో వరి సాగుకు రైతులు సుముఖత చూపలేదు. పల్నాడు జిల్లాలో ఈ ఏడాది సాగర్ జలాలు పూర్తిగా అందుబాటులో ఉన్నా అనుకున్న లక్ష్యం కన్నా 40 వేల ఎకరాల్లో తక్కువగానే వరి సాగు జరిగింది. సాగర్ ఆయకట్టు పరిధిలో 2 లక్షల ఎకరాల్లో వరి సాగుకు అవకాశం ఉ న్నా లక్షా 10 వేల ఎకరాల్లోనే సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించే మద్ధతు ధరలు అమలు జరిగేలా చట్టం చేయాలని ఎఐకెఎస్ చేపట్టిన ఉద్యమంపై రైతుల్లో ఆసక్తికరంగా మారింది. ఎంఎస్‌పిపై పార్లమెంటులో చట్టం చేసి అమలులోకి తీసుకురాగిలిగితే కష్టాల్లో ఉన్న రైతులకు ఎంతో కొంత మేలు జరిగినట్టు అవుతుంది.

ఎవిడి శర్మ

కెనాల్‌లో గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి-ఫిరంగిపురం

మండలంలోని వేములూరుపాడు కెనాల్‌లో గుర్తుతెలియన మృతదేహం లభ్యమైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ లక్ష్మీనారాయణ రెడ్డి వివరాల ప్రకారం సింగయ్య డొంక సమీపంలో కాలువలో సుమారు 30 సంవత్సరాల గల పురుషుడు మృత దేహం లభ్యమైనట్లు తెలిపారు. మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉబ్బిపోయిందని అన్నారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించినట్లు చెప్పారు.మృతుని ఆచూకి తెలిసిన వారు ఫిరంగిపురం పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని అన్నారు.

పేకాట స్థావరంపై దాడి

రూ.38,200 నగదు స్వాధీనం

ప్రజాశక్తి-కొల్లిపర

పేకాట స్థావరం పై పోలీసులు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్న సంఘటన మండలంలోని అత్తోట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కొల్లిపర ఎస్ఐ రవీంద్రారెడ్డి సిబ్బందితో శనివారం దాడి చేసి పేకాటాడుతున్న ఐదుగురిని అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ.38,200నగదు స్వాధీనం చేసుకోని వారిపై కేసు నమోదు చేశారు.

చిర్రావూరులో ఎడ్ల బండిలాగుడు పోటీలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

నవంబర్ 21 నుండి 23 వరకు ఒంగోలు జాతి ఎద్దుల, జాతీయస్థాయి పూటి బండిలాగుడు పోటీలు ఎంటిఎంసీ పరిధిలోని చిర్రావూరులో నిర్వహిస్తున్నట్లు చిరావూరు పశు ప్రదర్శన కమిటీ నిర్వాహకులు దనేకుల నరసింహారావు (బాబు) శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో లోకల్, జూనియర్స్, సీనియర్స్ విభాగములలో గెలుపొందిన ఎడ్ల జతకు బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ పోటీలకు ఎమ్మెల్యే ఆళ్ళ రామకష్ణారెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటలకు డ్రాతీసి, 9 గంటల నుండి పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలకు హాజరయ్యే రైతులకు, వీక్షించే ప్రజలకు భోజన వసతి కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు డి. నరసింహారావు 9963512307, ఎన్.రాధాకృష్ణ 9490920887, వి. హరిప్రసాద్ 9701482090, సుబ్బారావు 9704723823, జి. పూర్ణచంద్రరావు ,99852 33777 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఫాథర్ ఫాతిమా మరిరెడ్డి

టెక్నికల్ ఫెస్ట్‌లో యూనివర్సల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- మేడికొండూరు

విద్యార్థులు, విజయం దిశగా అన్ని రంగాలలో రాణించాలని యూనివర్సల్ ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాండెంట్ సెక్రెటరీ ఫాదర్ ఫాతిమా మరి రెడ్డి అన్నారు. మండలంలోని నరసరావుపేట రోడ్డులోని డోకిపర్రు యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల బాపట్లలో జరిగిన టెక్నికల్ ఫెస్ట్‌లో కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. శనివారం బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ కార్యక్రమం కళాశాలలో జరిగింది. కళాశాల కరస్పాండెంట్ సెక్రెటరీ ఫాతిమా మరిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయి పాలిటెక్నిక్ ఫెస్ట్‌లో నమూనా పోటీలో యూనివర్సల్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచి రూ. 10వేలు బహుమతి పొందారన్నారు. మొత్తం 102 నమూనాలు ప్రదర్శనకు రాగా రెండోవ స్థానంలో నిలవడం గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటర్ ట్రెజరర్ రెవరెండ్ ఫాదర్ విజయ భాస్కర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేశవరెడ్డి, డిప్లమా ప్రిన్సిపల్ జయరామిరెడ్డి , వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి - తెనాలి

జగనన్న కాలనీలలో గహ నిర్మాణాలు వేగవంతం కావాలని మున్సిపల్ కమిషనర్ ఎం. జస్వంత్ రావు చెప్పారు. నేలపాడు జగనన్న కాలనీ లేఅవుట్‌ను శనివారం ఆయన పరిశీలించారు. కాంట్రాక్టర్లు, నోడల్ ఆఫీసర్, సూపర్వైజర్లతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నోడల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు పనిచేస్తున్నారన్నారు. వీరు కాంట్రాక్టర్లు, లబ్ధిదారులకు మధ్య వారధిగా ఉన్నారన్నారు. ప్రతి కాంట్రాక్టర్ ప్రతిరోజు 30 గహాలకు సంబంధించిన వివిధ రకాల పనులను చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కే శ్రీనివాసరావు, గహ నిర్మాణ శాఖ ఈఈ భాస్కం˘రావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జడ్ సుధా కర్ పాల్గొన్నారు.

నేలపాడు లేఅవుట్లో కమిషనర్ జస్వంత్ రావు

అనుమానాస్పద యువకుడిపై స్థానికుల దాడి

పోలీసులకు అప్పగింత

మానసిక వికలాంగుడిగా నిర్ధారణ

ప్రజాశక్తి-నరసరావుపేట

పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల బిలాల్ మసీదు సమీపంలో జేబులో చాక్లెట్లు బిస్కెట్లతో దుప్పటి కప్పుకొని అనుమానాస్పదంగా తిరు గుతున్న యువకుడిని స్థానికులు గమనించారు. స్థానికులు ప్రశ్నించగా అతను సమాధానం చెప్పలేక పోవడంతో పిల్లలను ఎత్తుకుపోయే దొంగగా భావించి పట్టుకొని స్తంబానికి కట్టివేసి దాడిచేశారు. అనంతరం 1వ పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. విచారణ చేపట్టిన పోలీసులు ఉత్తరప్రదేశ్ దేవసేన జిల్లా గౌరీ బజార్ మండలానికి చెందిన ధర్మేంద్ర సత్తార్‌గా గుర్తించారు. సెంట్రింగ్ పనికి రాష్ట్రానికి వచ్చిన ధర్మేంద్ర మతిస్థిమితం సరిగ్గా ఉండకపోవడంతో ఇటీవల కొద్దిరోజులుగా పట్టణంలో సంచరిస్తున్నట్లు తెలిసింద న్నారు. ధర్మేంద్ర ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నాడని స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చే య ం న ు న్న ట్ల ఎస్ఐ ఎన్ వెంకటేశ్వరరావు తెలిపారు.

అభివృద్ధి చూడలేకే విమర్శలు

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి కార్యక్రమాల గురించి ఓర్వలేక ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తున్నారని పొన్నూరు ఎమ్మెల్యే కిలారు రోశయ్య విమర్శించారు. శనివారం చేబ్రోలులో మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లు మూడు కేటగిరీలుగా విభజించి లబ్దిదారులకు ఇళ్లు ఇవ్వలేదన్నారు. జగనన్న ఒక్క రూపాయి ఖర్చుతో టిడ్కో ఇళ్లకు పేదలను హక్కుదారులుగా చేస్తుంటే చేతకాని గత ప్రభుత్వం ఇపుడు విమర్శించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం గహ నిర్మాణ శాఖ ద్వారా కేవలము మూడు లక్షల ఇల్లు మాత్రమే ఇచ్చి అవి కూడా పూర్తి చేయకుండా అర్ధాంతరంగా వదిలి వెళ్ళిపోయిన పరిస్థితి ఉంటే జగనన్న ప్రభుత్వం పేదలకు 30 లక్షల ఇళ్ల స్థలాలు ఇచ్చి మరియు వాటిలో నిర్మాణాలు చేపట్టే విధంగా విజయవంతంగా చేస్తుంటే చూసి ఓర్వలేక బురద చల్లడం ఆస్యాస్పదంగా ఉందని విమర్శించారు. మూడు ప్రాంతాల సమగ్రాభివృద్ధికోసం నడుంబించి వికేంద్రీకరణను అవలంబిస్తున్న జగనన్న ప్రభుత్వంపై విమర్శలు చేయటం సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్తు అధ్యక్షులు కొక్కిలిగడ్డ సాహితీ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బత్తుల అనురాధ, బత్తుల ఆంజనేయులు, కొక్కిలిగడ్డ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF TE IVTH ADDL. DSTRICT JUDGE, GUNTUR
MVOP 374/2021

Between ;
Koniki Chandan Babu .... Petitioner
An
Jandhyala Venkata Sitharama Sastry and others ... Respondets
R3 :- Manikyam. K, S/o yellaiah, Salipet, Tenali, Guntur Dist.

ఈ నెంబరు పిటీషనులో పిటీషనరు నష్టపరిహారం కోరుచూ ఈనెంబరు ఓ.పి.ని దాఖలు చేసినాడు. సదరు పిటీషన్‌లో 3వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తాపత్రిక ద్వారా తెలియజేయమని ది. 25-11-2022వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గంలకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : 25-11-2022

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వి.బ్రహ్మారెడ్డి,
అడ్వకేట్, గుంటూరు.

వేలం ప్రకటన
మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P 94/2019 in O.S 293/2013

Between:
చింతల శేషమ్మ D/o రత్తయ్య, పిడుగురాళ్ళ ...DHR
And
సింగంశెట్టి నాగేశ్వరరావు, S/o శింగరమ్మ, పిడుగురాళ్ళ ...JDR

పై నెంబరు అమలులో ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని పై కోర్టు వారిచే ది.23-11-2022న ఉదయం గం.10-30ని॥లకు వేలం వేయబడును. వేలం పాటలో పాల్గొనదలచిన వారు పై కోర్టు వారి ఎదుట పైన తెలిపిన సమయమునకు హాజరై వేలంలో పాల్గొన కోరుచున్నాము.

షెడ్యూలు: గుంటూరు జిల్లా ప్రస్తుతం పల్నాడు జిల్లా నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు, పిడుగురాళ్ళ టౌన్ మరియు నగర పంచాయతీ ఆర్‌సిసి కప్పు గల నివాస గృహము, డోర్.నెం.8-338/1, విస్తీర్ణము య.1.1/4 సెంట్లుకు హద్దులు.
తూర్పు: గర్రె అన్నపూర్ణమ్మ గృహము, దక్షిణం: బజారు రోడ్డు, పడమర: అట్ల వెంకటేశ్వర్లు గృహము, ఉత్తరం:పులిబండ్ల నాగరాజు గృహము.
DHR Value Rs:5,00,000/-
Amin Value Rs:7,00,000/-
E.C.దాఖలా అన్యాక్రాంతములు లేవు
వేలం వాయిదా:23-11-2022

(By Order Of the Court)

డి.ఎ.చంద్రశేఖర్‌రావు
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది,
పిడుగురాళ్ళ.
గురజాల
తేది:19-11-2022

IN THE COURT OF THE HON'BLE MACT/II Addl.CHIEF JUDGE CITY CIVIL COURT; AT HYDERABAD
O.P.No. 2152 of 2019

Between:
D.Yadaiah ...Petitioner
A N D
Sye3d Khasimpeera & another ...Respondents

To
1.Syed Khasimpeera S/o. Mahaboob, age:Major, Occ: Business, R/o. H.No. 1-1-1/A9 Peddacharuvu, Narasarapet, Guntur Dist.,
2.Abdul Hameed.SK S/o. Abdul Ghani, Age Major, Occ: Driver, R/o. D.No.1-2-33, Mazerpet, Tenali, Guntur Dist.,

please take notice that the above petitioner had filed the case for grant of compensation for the injuries sustained by me in a motor vehicle accident which occurred on 22-09-2019 under the limits of P.S.Balanagar

The above case is posted to 23-11-2022 10-30 AM for your appear-ance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
P.V.RAMANA MURTIIY
ADVOCATE
COUNSEL FOR THE PETITIONER
H.NO. 3-7-6, Sri Sal Nagar Colony, Mansoorabad, L.B.Nagar, Hyderabad-68

'గోరుముద్ద'ను విజిలెన్స్ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని కంటెపూడి, కొమెరపూడిలలోని ప్రభుత్వ పాఠశాలలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం తనిఖీ చేశారు. కంటెపూడి ప్రాథమికోన్నత పాఠశాల, కొమెరపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద అమలు తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. స్వయంగా మధ్యాహ్న భోజనం రుచి చూశారు. విజిలెన్స్ ఏఓ జె.వాసంతి, విజిలెన్స్ ఎఈ వై.సత్యనారాయణ, సత్తెనపల్లి మండల విద్యాశాఖాధికారి ఎ. శ్రీనివాసరావు తనిఖీ చేశారు.

మిర్చి పొలాలను పరిశీలిస్తున్న ఉద్యానవన శాఖాధికారిణి

'బొబ్బరు' సోకిన మొక్కలను నాశనం చేయండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బొబ్బరు తెగులు సోకిన మిర్చి మొక్కలను నాశనం చేయాలని ఉద్యానవన శాఖా ధికారిణి సిహెచ్ జననీ రైతులకు సూచించారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్లలో బొబ్బర తెగుళ్ళు సోకిన మిర్చి పొలాలను ఉద్యానవన శాఖ అధికారిణి శనివారం పరిశీలించారు. అనంతరం మిర్చి రైతులకు అవగాహన కల్పించారు. 'బొబ్బర' సోకిన ప్రారంభంలోనే మిర్చి మొక్కలను పీకి వేసి, కాల్చి వేయాలని రైతులకు సూచించారు. ఎరువులవాడకంలో సమతుల్యం పాటించాలని విజ్ఞప్తి చేశారు. తెగుళ్ళ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మిర్చి రైతులకు అవగాహన కల్పించారు.

పల్నాడు వర్మి కంపోస్ట్ బ్యాగ్స్ అందజేత

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలంలోని కొత్తపల్లిలో ఎస్.డబ్ల్యూ.పి.సి షెడ్యూల్ లో తయారైన పల్నాడు వర్మి కంపోస్ట్ బ్యాగ్స్ ను మాచర్ల మండలం ప్రత్యేక అధికారి (పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి) మేకతోటి వెంకటప్పయ్య చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ వల్ల సేంద్రియ వ్యవసాయం చేయవచ్చని, రసాయన ఎరువులు వాడకుండా వర్మికంపోస్ట్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో సురేష్ విజయ్‌కుమార్, ఎం.ఈ.ఓ వేముల నాగయ్య, ఈ.ఓ.పి.ఆర్డి కోటేశ్వరరావు, కొత్తపల్లి సర్పంచ్ జయప్రకాష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుజాత,జె జె ఎంలు నాగమణి, మణి కుమారి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి మున్సిపాలిటిలో మలబురద శుద్ధ కర్మాగారాలు

ప్రజాశక్తి-వినుకొండ

రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటిలో మల బురద శుద్ధ కర్మాగారాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర పుర పాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా శనివారం వినుకొండ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక కారంపూడి రోడ్డులోని చెక్క వాగు వద్ద ఏర్పాటు చేసిన మల బురద శుద్ధ కర్మా గారం (ఎఫ్‌ఎస్‌టిపి)ను ముఖ్యఅతిథులు ఆదిమూలపు సురేష్, రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోనే రెండవ ఎఫ్‌ఎస్‌టిపిను వినుకొండలో ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. రూ.1.25 కోట్లతో దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నరసాపురం, మార్కాపురం, డోన్, కర్నూల్ మున్ని పాలిటిలో కూడా ఎఫ్‌ఎస్‌టిపిలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్యంపై ప్రజలు అవగాహన పెంపొందించుకుని, జాగ్రత్తలు పాటించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం పాటిస్తే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మానవ మల, బురద వ్యర్థాలను సెప్టిక్ ట్యాంకుల నుండి సేక రించి వాటిని నీటిగా తయారు చేసి మొక్క లకు, తదితర అవసరాలకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. లక్షల్లోపు జనాభా కలిగిన మున్సిపాలిటీల్లో ఎస్‌టి పిలు, లక్షపై జనాభా కలిగిన మున్ని పాలిటీలో ఎఫ్‌ఎస్‌టిపి లను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. పట్టణీకరణలో భాగంగా పారిశుద్ధ్య నివారణ చర్యలు తీసుకుంటున్నామని, పబ్లిక్ టాయిలెట్స్, ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ఉన్నాయని, లేనివారికి మరుగుదొడ్లు నిర్మిస్తామని, పట్టణ ప్రజలు మునిసిపల్ సిబ్బందికి సహకరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవాలని, స్వచ్ఛతపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో మార్పు రావాలని, ఆ దిశగా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. 'క్లీన్ ఆంధ్ర ప్రదేశ్' నినాదంతో ఇప్పటికే జిల్లాలో అనేకచోట్ల మరుగుదొడ్లు నిర్మించినట్లు చెప్పారు. కేంద్రం ద్వారా రోజుకు 13,000 లీటర్ల నీరు తయారవుతుందని, వాటిని వివిధ అవసరాలకు వినియోగించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన పల్నాడు జిల్లాను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని, పల్నాడు జిల్లాకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి ప్రోత్సహించాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఈ కర్మాగారం డెమో బ్రోచర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సుజాత పాల్, నరసరావుపేట ఆర్డిఓ శశిరెడ్డి పాల్గొన్నారు.

చెక్కవాగు వద్ద ఏర్పాటు చేసిన ఎఫ్‌ఎస్‌టిపి ను ప్రారంభిస్తున్న ఆదిమూలపు సురేష్, ఎంపి అయోధ్య రామిరెడ్డి, కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు

'చెకుముకి'లో జడ్‌పి పాఠశాల విద్యార్థులకు ప్రథమస్థానం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలలో పట్టణంలోని పసుమర్రులోని శ్రీమద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పఠాన్ అల్టాఫ్,తన్నీరు హిమ బిందు, ఎస్.కె.అఫ్రోజహ నియోజక వర్గ స్థాయిలో ప్రథమ స్థానం సాధించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమ్మద్ యాసిన్ శనివారం తెలిపారు. స్థానిక ఎన్నార్ది సెంటర్‌లోని సాదినేని చౌదరి హై స్కూల్‌లో నియోజకవర్గ స్థాయిలో శుక్రవారం జరిగిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో తమ విద్యార్థులకు 40 మార్కుల గాను 36 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయి పరీక్షలకు ఎంపికైనట్లు తెలిపారు. భారతీయ విజ్ఞాన మండలి నిర్వహించిన జిల్లా టాలెంట్ టెస్ట్‌కి షేక్ మొహమ్మద్ సుభాని, షేక్ అఫ్రోజహా, పఠాన్ అల్తాఫ్ అధిక మార్కులు సాధించి జిల్లా స్థాయి పరీక్షలకు ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థులను తల్లిదండ్రుల సంఘం చైర్మన్ ఈ. సుబ్బయ్య, వైఎస్‌చైర్మన్ టి. గోవర్ధన్, కౌన్సిలర్ జె.సుబ్బారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లా స్థాయి పోటీలకు 'గురుకుల' విద్యార్థినులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఈ నెల 18న మాచర్ల పట్టణంలో జరిగిన సైన్స్ చెకుముకి పోటీలలో స్థానిక డాక్టర్ బిఆర్ అంద బ్కేదర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు తమ ప్రతిభను చాటి మండలంలో ప్రథమ స్థానం పొందారని, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డి.బాలకృష్ణ తెలి పారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ డిసెంబర్ 19న గుంటూరులో జరిగే సైన్స్ చెకుముకి పోటీలలో తమ పాఠశాల విద్యార్థినులు పాల్గొంటున్నట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థినులు చదువుతో పాటు ఆటల పోటీలలో సత్తా చాటుతున్నారన్నారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన జట్టులో బత్తుల అనూష, ఎం.లావణ్య, మధుమతి ఉన్నారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీరాజ్యం ఉపాధ్యాయినులు సరళ, అనూష అభినందించారు.

మాచర్ల ఎస్.ఐగా సౌందర్ రాజన్

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణ ఎస్.ఐగా సౌందర్ రాజన్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. పట్టణ ఎస్.ఐగా పని చేస్తున్న సంధ్యారాణి సత్తెనపల్లికి బదిలీపై వెళ్ళగా ఆమె స్థానంలో సౌందర్ రాజన్ నియమితులయ్యారు. అమరావతి నుండి సాధారణ బదిలీలో భాగంగా ఆయన మాచర్లకు వచ్చారు. ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఐ మాట్లాడుతూ డిఎస్‌పి, సిఐల సలహాలతో పట్టణంలో నేర నియంత్రణకు కృషి చేస్తానని వివరించారు. పట్టణంలో రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు ఉన్నతాధికారుల సలహాలు పాటిస్తానని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, వైసిపి యువజన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు.

నాగులేరుకు సాగర్ జలాలు విడుదల

ప్రజాశక్తి - కారెంపూడి

ప్రపంచ చరిత్ర కలిగిన నాగులేరు (గంగదారి మడుగు)కు తహశీల్దార్ శ్రీని వాస్ యాదవ్, జలవనరుల శాఖాధి కారులు శనివారం ఎస్కేప్ ఛానల్ నుండి సాగర్ జలాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, ఈ నెల 23 నుండి ఐదు రోజులు పాటు పల్నాటి వీరారాధన ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో సాగర్ జలాలు విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు తెలుగు రాష్ట్రాల్లోని వీరాచారవంతులు, పిన్న పెద్దలు, కన్నమనీడలు కారెంపూడికి రానున్నట్లు చెప్పారు. వీరికి నీటి వసతి కల్పించేందుకు సాగర్ జలాలను విడుదల చేశామన్నారు.

చాపకూడుకు రూ. 4 లక్షల నిధులు మంజూరు

ప్రజాశక్తి - మాచర్ల

మండల కేంద్రమైన కారం పూడిలో నిర్వహించే అంకాళ్ళమ్మ తల్లి, శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరునాళ్ళ సందర్భంగా నిర్వహించే చాపకూడుకు జడ్.పి నిధులు రూ.4 లక్షలు మంజూరయ్యాయి. చాపకూడుకు గత ఏడాది రూ.2 లక్షలుగా ఉన్న ఫండ్‌ను రూ.4 లక్షలకు పెంపు చేసిన ఉత్తర్వును కారంపూడి గ్రామ పెద్దలకు అందజేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 23వ తేదీ నుండి 27 వరకు జరిగే ఉత్సవాలలో భాగంగా నిర్వహించే చాపకూడు కార్యక్రమానికి మంత్రులు, జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఉత్సవాలలో పాల్గొనే ప్రజలకు అసౌకర్యం కల్గకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

నిధుల మంజూరుపై హర్షం

ప్రజాశక్తి - కారెంపూడి: చాపకూడుకు జిల్లా పరిషత్ నిధులు రూ. 4 లక్షల నిధులు మంజూరు కావడంపై జెడ్పిటిసి షేక్ షఫి హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలి పారు. వీరారాధన ఉత్సవాలు ఈ నెల 23 నుండి ప్రారం భం కానున్నాయని, 25న చాపకూడు కార్యక్రమం ఉంటుందని చెప్పారు. సమావేశంలో వైసిపి యువజన విభాగం మండల కార్యదర్శి చిలుకూరు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి మేకల శారద శ్రీనివాసరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎ.ఏసోబు, కన్నమదాసు సేవాసమితి అధ్యక్షులు శేషయ్య పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే

విజయవాడ సిఆర్‌డిఎ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే విజయవాడ సిఆర్‌డిఎ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి అన్నారు. శనివారం స్థానిక సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద రెండో రోజు రిలే నిరాహార దీక్షలను రవి ప్రారంభించి మాట్లాడుతూ జనవరి నుంచి రాజధాని గ్రామాల్లో పారిశుధ్య పనులను నిలిపి వేసేందుకు ప్రభుత్వం యత్నించడం నిజమా, కాదా అని ప్రశ్నించారు? రాజధాని గ్రామాల పైన, ప్రజల పైన ప్రభుత్వం కక్ష కట్టినట్టుగా వ్యవహరిస్తుందని రవి మండిపడ్డారు. నాలుగో నెల గడుస్తున్నా పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించకుండా పని మానేసి వారే వెళ్లే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. రాజధాని గ్రామాల్లో పారిశుధ్య కార్మికుల్ని విధులు నుండి తొలగిస్తే రాజధాని గ్రామాలు చెత్తకుప్పలుగా మారే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ఇటువంటి ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలను, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రవి హెచ్చరించారు. రాజధాని పారిశుధ్య కార్మికులకు పెండింగ్ ఉన్న మూడు నెలల జీతం, అసెంబ్లీ , సచివాలయం హైకోర్టులో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులకు పెండింగ్ ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న విధంగా రూ15 వేల జీతం, రూ 6 వేలు మెడికల్ అలవెన్స్ కలిపి

తుళ్లూరు సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద కార్మికుల రిలే నిరాహారదీక్షలు

రూ 21 వేలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సచివాలయం, మంత్రులు ఇళ్ల ముందు కార్మికులు భిక్షాటన చేపడతారని అన్నారు. ప్రభుత్వం స్పందించి రాజధానిలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. దీక్షలలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్షురాలు చెరుకూరి సుశీల, సంఘం నాయకులు పి కొండమ్మ, జ్యోతి, తిరుపతమ్మ, కోటేశ్వరి, మార్తమ్మ,దేవి, మరియమ్మ, శివకుమారి, రాణి, అనిత, విక్టోరియా, అరుణ, చిన్నమ్మాయి పాల్గొన్నారు. కార్మికుల దీక్షలకు సిపిఎం, సిపిఐ నాయకులు పేరం బాబురావు, పచ్చల సాంబశివరావు, ఏఐటియుసి నాయకులు రాజు మద్దతు తెలిపారు.

22న కలెక్టరేట్ వద్ద యుటిఎఫ్ ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

పెండింగ్‌లో ఉన్న పిఎఫ్, ఎపిజిఎల్ఐ, ఇతర బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరుతూ ఈనెల 22న కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా కరపత్రాన్ని స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఈ ధర్నాలో జరుగుతున్నాయని, కావున ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 57 మండలాలకు చెందిన ఉపాధ్యాయులందరూల ఈ ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు సి.ఆదినారాయణ, ఎండి.షకీలాబేగం, జి.వెంకటేశ్వరరావు, ఎం.గురుబ్రహ్మం, కె.ధనరాజరావు, కె.రంగారావు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

అదనపు తరగతి గదులకు మేయర్ శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక 50వ డివిజన్, రత్నపురి కాలనీలో నగర పాలక సంస్థ ప్రాదమికోన్నత పాటశాలలో రూ.1.72 కోట్లతో నూతన తరగతి గదులు, పాటశాల మరమ్మతు పనులకు మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు శనివారం శంకుస్తాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రైవేటు పాఠశాలలను తీర్చిదిద్దాలని పాఠశాలల్లో నాడు-నేడు ద్వారా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, ఎంఇఒ ఖుద్దూస్, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.సుజాత, జిఎంసి అధికారులు పాల్గొన్నారు.

అన్ని పశువులకూ వ్యాక్సినేషన్

లంపి వైరస్ వ్యాక్సినేషన్‌ను పరిశీలించిన మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర పాలక సంస్థ నల్లపాడు రోడ్డులోని గోసంరక్షణ శాలను సందర్శించి, ఆవులకు లంపి వైరస్‌కు సంబంధించి ఇస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గోసంరక్షణశాలలో కొన్ని ఆవులకు లంపి వైరస్ లక్షణాలు ఉండటం గమనించి, వాటిని మిగతా ఆవుల నుండి దూరంగా క్వారంటైన్‌లో ఉంచి, వెంటనే వెటర్నరీ డాక్టర్‌తో మాట్లాడి ఆవులకు లంపి వైరస్‌కు సంబంధించిన వ్యాక్సిన్ వేయించుట జరిగిందన్నారు.అలాగే గుంటూరు నగరంలోని అన్ని ఆవులకు, గేదెలకు వ్యాక్సినేషన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రజారోగ్యాధికారులను ఆదేశించామన్నారు. ఈ వైరస్ సోకిన పశువులకు విపరీతమైన జ్వరం, శరీరంపై పుండ్లు ఏర్పడతాయని, వైరస్ సోకిన పశువులు రెండు వారాలకి లంగ్స్ దెబ్బతిని మరణిస్తాయన్నారు. కావున పశువుల యజమానులు వైరస్ లక్షణాలుంటే వెంటనే పశువుల డాక్టర్‌ని సంప్రదించి, వాక్సిన్ వేయించాలని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, సి.యం.హెచ్.ఓ విజయలక్ష్మి, యం.హెచ్.ఓ భాను ప్రకాష్, వెటర్నరీ డాక్టర్ వై.ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

గోశాలను సందర్శించిన మేయర్

చెకుముకి పోటీల్లో సత్తా చాటిన ఎన్‌ఎస్‌ఎస్‌ఎం హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలి

జన విజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పట్టణంలోని ఎన్ఎస్ఎస్ఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. మండల స్థాయిలో జరిగిన క్విజ్ పోటీల్లో పుతిన్ అబ్రహాం, నాగరాజు, లక్ష్మీమాధురి ప్రథమస్థానంలో నిలిచి, జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల్లో విద్యార్థుల అభినందన సభ న్విహించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు బెల్లంకొండ వెంకటల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ గడ్డేటి సురేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, బహుమతులను అందించి అభినందించారు. జిల్లా స్థాయిలోనూ విజేతలుగా నిలవాలన్నారు. గైడ్ టీచర్ సోమశేఖర్‌ను అభినందించారు. కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్ రాజు, ఉపాధ్యాయులు నాగమ్మ, ప్రసాద్, రాయన్న, రాజకిషోర్, సంపూర్ణ, ప్రసూనాదేవి, జాన్‌బి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో డ్రోన్లతోనే వ్యవసాయం

ప్రజాశక్తి-గుంటూరు

భవిష్యత్‌లో రైతులందరూ డ్రోన్లతోనే వ్యవసాయం చేస్తారని ఏపీ డ్రోన్ కార్పొరేషన్ సీఈవో, ఎండీ ఆళ్ల రవీంద్ర రెడ్డి అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 'డ్రోన్ సమ్మేళన్-2022' అనే పేరుతో సమీప ప్రాంతాల్లోని రైతులకు డ్రోన్ల వినియోగం, ఉపయోగాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ డ్రోన్ కార్పొరేషన్ సీఈవో, ఎండీ ఆళ్ల రవీంద్రరెడ్డి మాట్లాడుతూ దేశంలో డ్రోన్ల వినియోగం రోజురోజుకు పెరుగుతోందన్నారు. అడ్మినిస్ట్రేటివ్, పోలీస్ విభాగం, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, మైనింగ్, బీమా, మీడియా వినోదం వంటి అనేక రంగాలలో తక్కువ మంది జనాభాను వినియోగించి అతి తక్కువ ఖర్చుతో పనులను పూర్తి చేయడానికి డ్రోన్లను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. గతేడాది నుంచి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ డ్రోన్ల వినియోగంపై గల నిబంధనలను కూడా సరళీకరించిందన్నారు. దీని వలన డ్రోన్లను అభివద్ధి చేయడానికి స్టార్టప్ కంపెనీలు ముందుకు వస్తాయన్నారు. సీడ్‌ఏపీ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ జి.పార్థసారథి మాట్లాడుతూ రైతులు క్రిమిసంహారక మందులతో పాటు పిచికారీ ఖర్చులను ఆదా చేయడానికి పంటలో కేవలం తెగులు పట్టిన ప్రదేశాలలో మాత్రమే పిచికారీ చేసే సామర్థ్యాలు కలిగిన డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. అంతేకాకుండా వైద్యపరమైన ఎమర్జెన్సీ సేవలకు కూడా డ్రోన్లను వినియోగించవచ్చన్నారు. ఈ సందర్భంగా సమీప ప్రాంతాల్లోని రైతులకు అతి తక్కువ ఖర్చుతో డ్రోన్లను చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో, విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఎక్స్‌పెక్ట్ ఆగ్రో టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్, విజయవాడలోని ఫాపెల్ డ్రోన్‌టెక్ ప్రైవేటు లిమిటెడ్, ప్యాసింజర్ డ్రోన్ రీసెర్చ్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది. కార్యక్రమంలో విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆళ్ల రవీంద్రారెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

దామరపల్లిలో ఇళ్ల నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు

పేదలందరికీ ఇళ్ళ పథకంలో చేపట్టిన ఇళ్ళ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి గహ ప్రవేశాలకు సిద్దం చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం దామరపల్లిలో జగనన్న లేఅవుట్‌లో ఇళ్ళ నిర్మాణాల పురోగతిని నగర కమిషనర్ గహ నిర్మాణ శాఖాధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దామరపల్లి లే అవుట్ లో 1972 మందికి లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలు ఇవ్వడం మంజూరు అయ్యాయని, కొందరు సొంతగా ఇళ్ల నిర్మాణం చెసుకుంటున్నారని, కాంట్రాక్టర్‌కు అప్పగించారన్నారు. లబ్దిదారులు తమ ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఈ.ఈ. శంకరరావు, డి.ఈ.ఈ. హనీఫ్, హౌసింగ్ ఏ.ఈ లు, సచివాలయ కార్యదర్శులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్, ఎమ్మెల్యే తదితరులు

నాడు-నేడు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు

వట్టిచెరుకూరు మండలం, కాట్రపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు మంజూరైన రెండు నూతన తరగతి గదుల నిర్మాణానికి జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, జెడ్పీటిసి వెంకటలక్ష్మితో తదితరులతో కలిసి క్రిస్టినా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రిస్టినా మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు త్వరలో ఆలిన్ వన్ గైడ్‌లు అందచేయబోతున్నట్లు తెలిపారు. అలాగే జెడ్పీ పాఠశాలలకు త్వరలో నైట్ వాచ్‌మెన్ల అవసరం కూడా తీరనుందన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు వాడకాన్ని తగ్గించి, చదువుపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు హెనీ క్రిస్టినాకు శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో కాకుమాను జెడ్పీటిసి గుల్జార్‌బేగం, ఎంపిపి, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

అడ్మిన్ సెక్రెటరీల సస్పెన్షన్ సరికాదు

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో వార్డు అడ్మిన్ సెక్రెటరీలను అకారణంగా సస్పెన్షన్ చేయటం కరెక్ట్ కాదని ఏపిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు అన్నారు. జిఎంసి పరిధిలోని ఇద్దరు అడ్మిన్ సెక్రెటరీలను సస్పెన్ నేపథ్యంలో శనివారం ఎన్‌జిఒ నాయకులు జిఎంసి అడిషనల్ కమిషనర్ పి.రోజాకు వినతిపత్రం అందచేశారు. ఈనెల 18న ఇద్దరు అడ్మిన్ సెక్రెటరీలను సస్పెన్ చేసినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని, వారిని అకారణంగా సస్పెన్షన్ చేశారని పేర్కొన్నారు. దీనిపై అడిషనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, ఉద్యోగులకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారని శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మూర్తి, సిటీ అధ్యక్షులు ఎస్‌పిఎస్ సూరి, కార్యదర్శి చింతల కళ్యాణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-రొంపిచర్ల

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ జోసఫ్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో శనివారం వరల్డ్ టాయ్ లెట్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు స్వచ్ఛ రన్, అవగాహన ర్యాలీ జరిగింది. ర్యాలీని జోసఫ్ కుమార్ ప్రారంభించారు. అనం తరం మండల పరిషత్ కార్యాలయ సమా వేశ మందిరంలో మరుగుదొడ్లు విని యోగంపై అవగాహన సమావేశం నిర్వహించారు. జోసఫ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ మల విసర్జన చేయరాదని అన్నారు. దీనివలన దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగించుకో వాలని సూచించారు. ఎండిఓ కె.మ్యాథ్యూ బాబు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతకు మరుగుదొడ్ల వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్.ఐ సురేష్ బాబు, సర్పంచ్ తిప్పగుడిశ జయమ్మ, విఆర్ఓ పడాల సుబ్బారెడ్డి గ్రామ కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామవాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **చిలకలూరిపేట:** ప్రపంచ టాయిలెట్ డే సందర్భంగా స్వచ్ఛతా రన్ కార్యక్రమాన్ని శ్రీ మద్ది కామయ్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మొహమ్మద్ యాసిన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతి కార్యాలయ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎ.పూర్ణచంద్రరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్వేత, అగ్రికల్చర్ అసిస్టెంట్ సౌజన్యరెడ్డి, మహిళా పోలీసు శివపార్వతి పాల్గొన్నారు. **క్రోసూరు:** క్రోసూరు పంచాయతి ఆధ్వర్యంలో టాయిలెట్ డే నిర్వహించారు. టాయిలెట్ వాడకం వల్ల ఆరోగ్య కరమైన ప్రయోజనాలు ఉన్నాయని పంచాయతి జూనియర్ అసిస్టెంట్ ఆది నారాయణ తెలిపారు. విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

వరల్డ్ టాయ్ లెట్ డే సందర్భంగా రొపిచర్లలో నిర్వహిస్తున్న ర్యాలీ

చిలకలూరిపేటలో..

క్రోసూరులో..

డెయిరీల అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-ఈపూరు

పాలతో ఆర్థిక అభివద్ధిని సాధించవచ్చని పశుసంవర్ధక శాఖ ఏడిఏ శ్రీనివాసమూర్తి అన్నారు.మండల కేంద్రమైన ఈపూరు రైతు భరోసా కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు పాల దిగుబడి వలన పొందే ప్రయోజనాలను శనివారం వివరించారు. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం అమూల్ పాల డెయిరీ లను డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు. డెయిరీ ల అభివృద్ధికి అందరూ సహకరించాలని, ప్రతి మహిళ పశు పోషణను ఆదాయ వనరుగా భావించాలన్నారు. అధిక పాల దిగుబడి ద్వారా మంచి ఆదాయం పొందవచ్చన్నారు. ప్రభుత్వం ద్వారా పొందే రుణాలను డ్వాక్రా మహిళలు కుటుంబ ఆర్థిక అవసరాల కోసం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీఎం రంగారెడ్డి, యానిమేటర్లు పాల్గొన్నారు.

గీతమ్ గ్లోబల్ మైండ్స్‌లో ఒలంపియాడ్

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక మెయిన్ బజార్ లోని గీతమ్ గ్లోబల్ మైండ్స్ పాఠశాలలో రామానుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ నిర్వహణ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 2022-23 విద్యాసంవత్సరానికి శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ టెస్ట్ నిర్వహించారు. 4వ తర గతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎన్. సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాథ్స్ ఒలింపియాడ్‌ల వలన విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తి, పోటీ తత్వం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా గణిత సమస్యలను సులభంగా పరిష్కరించగల నైపుణ్యాలు అలవడతాయన్నారు.

హద్దు మీరితే సహించేది లేదు : ఎంపిపి

ప్రజాశక్తి - కారెంపూడి

తెలుగుదేశం పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని ఎంపీపీ మేకల శారద శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒప్పిచర్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పంగులూరి పుల్లయ్య వ్యక్తిగత మరుగుదొడ్ల విషయంలో లక్షల రూపాయలు ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని ఆ విషయంలో కొంతమంది సిబ్బంది కూడా బలయ్యారని ఇప్పటికి కూడా వారికి ఎలాంటి బుక్తి లేకుండా జీవన ఉపాధి కోల్పోయారన్నారు. ఎస్సీ సెల్ నాయకులు కొమ్ము చంద్రశేఖర్ మాట్లాడుతూ పిన్నెల్లి సోదరులపై టిడిపి కార్య కర్తలు విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు . సమావేశంలో సీనియర్ నాయకులు షేక్ అక్బర్, వైసిపి యూత్ కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ మునిసిపల్ కమిషనర్ పై మంత్రికి ఫిర్యాదు

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ పురపాలక సంఘం కమిషనర్ బి శ్రీనివాసరావుపై పట్టణానికి చెందిన మేడమ్ రమేష్ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఫిర్యాదు చేశారు. బి శ్రీనివాసరావు గత ఐదేళ్లగా మున్సిపల్ కమిషనర్ గా డిప్యూటేషన్ పై పనిచేస్తున్నారని, అతని డిప్యూటేషన్ కాల పరిమితి ఈనెల తొమ్మిదో తేదీతో ముగిసిందని పేర్కొన్నారు. కమిషనర్ అవినీతి, అక్రమాలపై మునిసిపల్ శాఖ అధికారులు, గవర్నర్ విచారణకు ఆదేశించడం జరిగిందని వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఐదు సంవత్సరాలు ముగిసిన తర్వాత డిప్టేషన్ కొనసాగింపు ఉండదని అవినీతి ఆరోపణలతో విచారణ జరుగుతున్న కమిషనర్ను తన మాత సంస్థ అయినా పంచాయతీరాజ్ పంపవలసిందిగా ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే డిప్యూటేషన్ రద్దుచేసి అతనిపై ఉన్న అవినీతి ఆరోపణలు ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని మేడమ్ రమేష్ కోరారు. మంత్రి ఆదిమూలపు సురేష్ స్పందిస్తూ హైకోర్టులో ఈ కేసు ఉన్న విషయం తెలుసునని, దీనిపై చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు రమేష్ వివరించారు. ఎండ్లూరి వీరయ్య, శావల్యాపురం మండల శివాజీ, వెంకయ్య , జెడ్డా లక్ష్మీనారాయణ, పూలేటి పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదలలో రూ.30.30 కోట్లతో అభివృద్ధి పనులు : మంత్రి అంబటి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

సంక్షేమ పథకాల అమలులో ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి కోట్ల రూపాయల జమ చేసి, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని మాదలలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల గురించి వివరించారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ నవరత్నాల ద్వారా రూ.24.99 కోట్లు, అభివృద్ధి పనులకు రూ.5.31 కోట్లతో మాదలలో మొత్తం రూ.30.30 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్. కోటేశ్వరమ్మ ,ఎంపిటిసిలు జి.నాగ అంజిబాబు, చిన్న మహబూబ్, ఉపసర్పంచ్ వై.సైదా, కె.పుల్లారెడ్డి, మండల నాయ కులు ఎంజెఎం రామలింగారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం

అదనపు ఎస్పీ బిందు మాధవ్

ప్రజాశక్తి- నరసరావుపేట

మృతి చెందిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పటికీ అండగా ఉంటుందని అదనపు ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. పల్నాడు జిల్లా ఏ.ఎన్.ఎస్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్‌కుమార్ ఈ ఏడాది జూన్ నెలలో గుండెపోటుతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అతని భార్య శైలజకు పోలీస్ శాఖ తరపున వితంతు సహాయంగా రూ.50 వేల చెక్కును అందజేశారు. భవిష్యత్తులో ప్రవీణ్ కుమార్ కుటుంబానికి పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కార్ర్యమంలో పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.మాణిక్యాలరావు, ఆఫీస్ సూపరింటెండెంట్ ఎస్.ఎమ్ షఫీవుల్లా పాల్గొన్నారు.

కానిస్టేబుల్ భార్యకు చెక్కు అందజేస్తున్న అదనపు ఎస్పీ బిందు మాధవ్

పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ క్యాంపులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చిలకలూరిపేట నియో జకవర్గంలోని చిలకలూరిపేట మున్సిపాలిటి, రూరల్ పరిధిలోని నాదెండ్ల,యడ్లపాడు ఓట్లకు సంబంధించి ప్రత్యేక క్యాంప్ నిర్వ హిస్తున్నట్లు మండల తహశీల్దార్ జి.సుజాత ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఓట్లకు చేర్పులు, మార్పులు, తొలగింపుల కోసం స్పెషల్ క్యాంపులు శనివారం నిర్వహించినట్లు తెలిపారు. ఆదివారం కూడా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-నూజెండ్ల

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూజెండ్లలో శనివారం రోటరీ క్లబ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో గన్నమనేని పెద అంజయ్య జ్ఞాపకార్థం విద్యార్థినీవిద్యార్థులకు 600 నోట్ పుస్తకాలు పంపిణీ జరిగినది. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు అన్నపూర్ణమ్మ, రోటరీ క్లబ్ గ్రేటర్ వినుకొండ అధ్యక్షులు ఆలా శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు గన్నమనేని నారాయణరావు, నూజెండ్ల గ్రామ రోటరీ క్లబ్ సభ్యులు గంగినేని వెంకటేశ్వరరావు,రోటరీ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు



మండలంలోని హుస్సేన్ నగరంలో శనివారం పెదకూరపాడు, కన్నెగండ్ల గ్రామాల వారికి మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం లీగల్ సెక్రెటరీ మాగులూరి హరిబాబు, పెదకూరపాడు మండల టిడిపి అధ్యక్షులు ఆర్తిమల్ల రమేష్, నాయకులు బెల్లంకొండ రాంగోపాల్రావు,ముంతాజ్, లీలావతి, అప్పారావు, కృష్ణారావు, ప్రసాదు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నింబధనలపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే పట్టణంలో నిర్వహించిన ర్యాలీని పట్టణ ఎస్ఐ నారాయణ ప్రారంభించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం ద్వారా వాహన ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిజిఎం మురళీకష్ణ, డీన్ క్రాంతి కుమార్, ఆర్ ఐ రామారావు, ప్రిన్సిపాల్ పి శైలజ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలకు కు.ని చికిత్సలు

ప్రజాశక్తి- మంగళగిరి

నగరంలో వీధి కుక్కలు సమస్య పెచ్చుమీరటంతో సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక ధృష్టి పెట్టారు. కార్పొరేషన్ పరిధిలో సుమారు 2వేల వీధి కుక్కలు ఉంటాయని గుర్తించిన అధికారులు వాటికి జియో ట్యాగ్ వేసి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిపించనున్నారు. సోమవారం నుంచి కార్యాచరణను ప్రారంభించనున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి శనివారం తెలిపారు.

కర్నూలు పర్యటనలో చంద్రబాబు వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-తెనాలిరూరల్:

జ్యుడిషియల్ క్యాపిటల్‌గా కర్నూలు ప్రతిపాదనపై టిడిపి నేత చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను పలువురు వైసిపి న్యాయ విభాగం నాయకులు ఖండించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో శుక్రవారం పర్యటించిన టిడిపి అధినేత తన వయసును, హెూదాను విస్మరించి న్యాయ రాజధానిపై, న్యాయవాదులపై, చివరికి పోలీసులపై కూడా అవాకులు చవాకులు పేలారన ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలను, పార్టీ శ్రేణులను రెచ్చగొట్టేవిగా ఉన్నాయన్నారు. ఇకనైనా టిడిపి తన వైఖరి మార్చుకోకుంటూ ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో చింకా సురేష్‌యాదవ్, గుమ్మడి రవరాజు, .జి.కృష్ణ మాట్లాడారు. న్యాయవాదులు నాగేశ్వరరావు, నాగార్జున, ఎన్.చంద్రశేఖర్,పి. నాగేవ్వరరావు, బాలకృష్ణనాయక్ పాల్గొన్నారు.

బ్రహ్మానందపురంలో నూతన చర్చి ప్రారంభం

ప్రజాశక్తి- తాడేపల్లి

వేమారెడ్డిని సన్మానిస్తున్న సంఘస్తులు

తాడేపల్లి పట్టణంలోని బ్రహ్మానందపురంలో నూతనంగా నిర్మించిన చర్చి ప్రారంభ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానికసంస్థల రాష్ట్ర అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డిని సంఘస్తులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దర్శి విజయశ్రీరమేష్, మాజీ వైస్‌చైర్మన్ డి.రామకృష్ణారెడ్డి, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గోల్డ్, సిల్వర్, డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా నేమిచంద్

ప్రజాశక్తి-తెనాలి

గోవాడ నేమిచంద్

జిల్లా గోల్డ్, సిల్వర్ అండ్ డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గోవాడ నేమిచంద్ శనివారం తెలిపారు. గుంటూరులో శుక్రవారం రాత్రి అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు కపిలవాయి విజయకుమార్ అధ్యక్షతన సమావేవం జరిగింది. ఉమ్మడి గుంటూరు జిల్లాను విభజించిన నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన గుంటూరు జిల్లాకు నేమిచంద్ అధ్యక్షులయ్యారు. ఇప్పటి వరకూ తెనాలి అధ్యక్షులుగా ఆయన పనిచేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనను పలువురు వ్యాపారులు, అసోసియేషన్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శి వెల్లంపల్లి సత్యనారాయణమూర్తి, పి.మణికుమార్, ఎ.అభ్యుతరావు, కె.వెంకటసురేష్ పాల్గొన్నట్లు నేమిచంద్ తెలిపారు.

చేబ్రోలు మండలం శేకూరు

పొన్నూరు రూరల్ చింతలపూడి

తెనాలి రూరల్ అయితా నగర్

ముగిసిన బాలల హక్కుల వారోత్సవాలు

ప్రజాశక్తి - చేబ్రోలు

బాలికలపై వివక్ష చూపుడం ,వేధింపులు గురిచేయడం తగదని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శలపాడు మహిళా సంరక్షణ కార్యదర్శి మహాలక్ష్మీ అన్నారు. బాలికలపై వేధింపులు ,హింసపై విద్యార్థులకు శనివారం మండలంలోని శేకూరు గ్రామంలోని హైస్కూల్ అవగాహన సదస్సు నిర్వహించారు. చైల్డ్ రైట్స్ అడ్వొకేసి పౌండేషన్ -క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను నియంత్రించాలన్నారు. శేకురు మహిళా సంరక్షణ కార్యదర్శి జె.ఫణి ప్రవల్లిక మాట్లాడుతూ భద్రమైన స్పర్శ, అభద్రమైన స్పర్శ గురించి వివారించారు. బాలలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు 1098 చైల్డ్ హెల్ప్ లైన్, 181 మహిళా హెల్ప్ లైన్, 100 పోలీసు వారికి ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు. చేబ్రోలు - 3 మహిళా సంరక్షణ కార్యదర్శి నాగ దుర్గ బాలల పట్ల ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే ధైర్యంగా దగ్గరలో ఉన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, బాగా నమ్మకమైన వారికి తెలియజేయాలన్నారు.కార్యక్రమంలో హైస్కూల్ సిబ్బంది, చైల్డ్ రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్ - సిఆర్ఎయఫ్ కో-ఆర్డినేటర్ జి.వెంకయ్య, క్రాఫ్ సిబ్బంది,బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

పొన్నూరు మండలం చింతలపూడి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాలల వారోత్చావాలు నిర్వహించారు. కార్యక్రమంలో బాలికలు -లైంగిక వేధింపులు బాలికలు అక్రమణ రవాణా గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ మొదలగు అంశాల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమ నికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. పద్మాలత, గ్రామ పంచాయితి సెక్రెటరి మహబూబ్ సుభాని, ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, సచివాలయ మహిళా పోలీస్ ఎం. శ్రీలక్ష్మి , అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి తెనాలి రూరల్

బాలల హక్కుల వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఐసిడిఎస్ సెక్టార్ 1 పరిధిలో శనివారం వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక అయితా నగర్ 40వ వార్డులో కిషోర్ బాలికలకు భద్రత, అభద్రత స్పర్శ పై అవగాహన కల్పించారు. బాలల అక్రమ రవాణా, బాలికలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎం. సుచిత్ర, అంగన్వాడి కార్యకర్తలు ఎలిజబెత్, సువర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఏభై ఏళ్ళ క్రితం విద్యాసంస్థల్లో చదివిన బృందం

స్థానిక కొత్తపేటలోని తాలూకా హైస్కూల్, జూనియర్ కళాశాల్లో 1967-74 కాలంలో ఆరో తరగతి వరకూ తాలూకా హైస్కూల్‌లో, ఇంటర్ తాలూకా జూనియర్ కళాశాల్లో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం స్థానిక కొత్తపేటలోని మాండలిక ఆశ్రమంలో జరిగింది.. పాఠశాలలో, కళాశాలలో మెలిగిన తీరు, అప్పటి గురువులతో అనుబంధాలను నెమరువేసుకున్నారు.కొందరు బ్యాంకు మేనేజర్లుగా, కళాశాల ప్రిన్సిపాల్స్‌గా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. పదవీవిరమణ చేసిన వారు కూడా ఉన్నారు. కార్యక్రమాన్ని కె.పార్ధసారధి, వివిఎస్ఆర్‌కే బాషా, ఎన్‌విఎల్ఎన్ ప్రసాద్, డివిఎల్ సోమయ్యశాస్త్రి, జెఎస్ భగవాన్, కేఎస్ మురళీమోహన్, ఎం.శివకుమార్, పి.భానుమూర్తి, పరమేశ్వరశర్మ, బి.అశోక్‌కుమార్ పర్యవేక్షించారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి డి. సంతోష రూపావాణి

రూ.80 లక్షలతో సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి- దుగ్గిరాల

అబివృద్ధి సంక్షేమంతో పాటు ప్రభుత్వం రోడ్లను కూడా అబివృద్ధి చేస్తుందని మండల ప్రజా ప్రతినిధులు వ్యాఖ్యానించారు. మండల కేంద్రం దుగ్గిరాలలో దాదాపు రూ.80 లక్షలతో ఏడు సీసీ రోడ్లకు శనివారం భూమి పూజ చేసి శంకుస్థాపన నిర్వహించారు. దళితవాడలో 2, అలీనగర్లో 2, రజక పేటలో2 రోడ్లకు ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి , జడ్పిటిసి మేకతోటి అరుణ, యాడ్ చైర్మన్ షేక్ బాజీ సర్పంచ్ బాణావతి ఖుషి భాయ్ చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహించారు. మైనింగ్ నిధులు రూ.40 లక్షలు కాగా ఎంపీ అయోధ్య రామిరెడ్డి ఇచ్చిన ఎంపీ నిధులు , పంచాయతీ ,మండల పరిషత్ నిధులు రూ.40 లక్షలు మొత్తం రూ.80 లక్షలతో రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దానబోయిన వెంకటేశ్వరరావు, డి. వీరయ్య, బి. వెంకటేశ్వర నాయక్,ఎంపీటీసీ షేక్ మహబూబ్ సుభాని, కంభంపాటి క్రాంతి కుమార్ ,షేక్ నాగూర్, సూపర్డెంట్ డి.వీరయ్య పాల్గొన్నారు.

ఇంటెల్ హైస్కూల్లో ప్రారంభమైన సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి -మేడికొండూరు.

శ్రీహరికోట నుండి తెప్పించిన నమూనా రాకెట్లను తిలకిస్తున విద్యార్థులు

రోజు ,రోజుకీ మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ప్రతి విద్యార్థి దేశ ప్రగతిని పెంపొందించే లా పరిశోధనలు చేయాలని, ఇంటెల్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయ కుమార్ అన్నారు. మండలంలోని పేరేచర్ల జంక్షన్లోని ఇంటెల్ హైస్కూల్లో రెండు రోజుల సైన్ ఎగ్జిబిషను శనివారం మొదటి రోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సైన్సు ఎగ్జిబిషన్లో విద్యార్థులు ఏర్పాటు చేసిన పరిశోధనలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. పలు హైస్కూల్ నుండి విద్యార్థులు ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు వచ్చారు. ఎగ్జిబిషన్లో ప్రత్యేక ఆకర్షణగా శ్రీహరి కోట అంతరిక్ష కేంద్రం నుండి తెచ్చిన రాకెట్లు నిలిచాయి. తల్లిదండ్రులు, విద్యార్థులు చేసిన పరిజ్ఞానాన్ని చూసి మంత్రముగ్ధులయ్యారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ రన్ను హుస్సేన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదలకు అన్నం వడ్డిస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

నూరో రోజుకు అన్నా క్యాంటీన్ నిర్వహణ

ప్రజాశక్తి-తెనాలి:

స్థానిక మార్కెట్ కూడలి గెయిటీ థియేటర్ సమీపంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో దాతల సాయంతో పున:ప్రారంభించిన అన్నా క్యాంటీన్ నిర్వహణ శనివారం నాటికి 100వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హాయంలో పేదలకు పట్టెడన్నం పెట్టాలక్ష్యంతో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లను ఈ ప్రభుత్వం నిర్ధాక్షణ్యంగా మూసివేసిందన్నారు. మూడేళ్ల ఎదురు చూసినా వాటిని ప్రారంభించే ఆలోచన ప్రభుత్వంలో లేకపోవటంతో స్వతహాగా పున:ప్రారంభించి, ఎన్ని సవాళ్ల ఎదురైనా కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టి.హరిప్రసాద్, గడవర్తి సుబ్బయ్య, మహ్మద్ ఖుద్దూస్, పసుపులేటి త్రీమూర్తి, ఆర్.సూర్యకిరణ్‌తేజ పాల్గొన్నారు.

18వ వార్డులో బాదుడే బాదుడు

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని 18వ వార్డులో టిడిపి అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెరిగిన ధరలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. నిత్యావసర సరుకుల ధరలతోపాటు పెద్దఎత్తున లిక్కర్ స్కామ్‌కు ఈ ప్రభుత్వం పాల్పడిందని విమర్శించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి దారా దాసుతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

నిర్లక్ష్యం, అశ్రద్ధ వహిస్తే చర్యలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చేబ్రోలు

గడపగడపకూ మన ప్రభుత్వంలో ప్రజల నుంచి సమస్యలను ఆయా పరిధిలోని అధికారులు నిర్లక్ష్యం, అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని, సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. శనివారం శనివారం చేబ్రోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కొక్కిలిగడ్డ సాహితీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా సచివాలయ పరిధిలోని సచివాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 లక్షల గ్రాంటు విడుదల చేసిందని తెలిపారు. డిసెంబర్ నాటికి పెండింగ్లో ఉన్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ యం.వాణి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ నుంచి పొందాల్సిన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడానికి నిర్ణీత సమయం ఉంటుందని ప్రజలకు దీనిపై అవగాహన ఏర్పరచాలని ప్రజాప్రతినిధులను కోరారు. చేబ్రోలు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల వేతనాలు త్వరితగతిన చెల్లించాలని అధికారులను ఆదేశించారు.

టిడిపి ప్రభుత్వ హయాంలో

ఎంపిక చేసిన వారికే టిడ్కో ఇళ్లు

- రూ.25 వేలకే 300 గజాల ఇంటిని ఇస్తున్నాం
- నిరాశ, నిస్పృహలతో బాధ్యత మరచిన చంద్రబాబు
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్

ప్రజాశక్తి - వినుకొండ

మాట్లాడుతున్న మంత్రి సురేష్

ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు నిరాశా నిస్పృహలకు గురై బాధ్యతను మరచిపోతున్నారని, కర్నూలులో టిడ్కో ఇళ్ల వద్దకు వెళ్లి రాజకీయ చేయడం తగదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ విమర్శించారు. టిడిపి ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదార్లకే ఇళ్లను ఇస్తున్నామన్నారు. వినుకొండకు శనివారం వచ్చిన ఆయన స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. టిడ్కో ఇళ్లకు రంగలూ వేయలేదనేది వాస్తవం కాదని, మౌలిక సదుపాయాలు కల్పించాకే ఇళ్లను ఇచ్చామని చెప్పారు. 300 చదరపు గజాల ఇంటిని రూ.25 వేలకే మంజూరు చేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 40 వేల మందికి ఇప్పటికే అందించామని తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి 1.80 లక్షల మందికి ఇళ్లు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. సొంత పుత్రునిపై ఆశతో చంద్రబాబు ఉన్నాడని, అయితే ఆయన ఉత్త పుత్రుడని, మరోవైపు దత్త పుత్రుడు వేరే పార్టీవైపు చూడ్డంతో చంద్రబాబు నిరాశకు గురవుతున్నారని ఎద్దేవ చేశారు. మంత్రివెంట ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఉన్నారు.

బిజెపి-జనసేన పొత్తుపై భయం

ప్రజాశక్తి - నరసరావుపేట : స్థానిక వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. మోడీ పర్యటనతో బిజెపి-జనసేన పొత్తు తథ్యమని తెలుసుకున్న చంద్రబాబుకు భయం పట్టుకుందన్నారు. కర్నూలు పర్యటనలో ఆయన వ్యాఖ్యలు సరికాదని, వికేంద్రీకరణపై ప్రజలు ప్రశ్నించగా వాటికి స్పందించకపోగా మాటల దాడి చేశారని విమర్శించారు.

వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారితో బహుమతుల ప్రదానోత్సవంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్

దేశ ప్రగతికి యువత సోపానాలవ్వాలి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా యువజనోత్సవాలు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్‌హాల్‌లో శనివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన జెసి శ్యామ్‌ప్రసాద్ తొలుత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. విద్యతోపాటు అన్ని రంగాల్లో యువత నైపుణ్యం పెంచుకుని దేశ ప్రగతికి సోపానాలుగా మారాలని కోరారు. ఇందుకోసం స్వామి వివేకనంద చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కెబిఎస్ ప్రగతి మాట్లాడుతూ స్వామి వివేకానంద చూపిన బాటలో యువత నడిచి మంచి ఆధునిక సమాజం వైపు అడుగులేయాలని చెప్పారు. ఇదిలా ఉండగా ఉత్సవాల్లో పాల్గొనేందుకు 380 మంది నమోదు చేసుకున్నారని జిల్లా యువజన సర్వీసుల శాఖాధికారి పి.వెంకట నారాయణ తెలిపారు. సాయంత్రం నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

స్వామి వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెసి

టెక్నాలజీని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

టెక్నాలజీని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుని దాన్ని విద్యార్థులకు చేర్చాలని ఇంజినీరింగ్ అధ్యాపకులకు కెఎల్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి సూచించారు. ఐ ట్రిపుల్ ఈ అంతర్జాతీయ సదస్సును వర్సిటీ, గుంటూరు సబ్ సెక్షన్‌ల అధ్వర్యంలో శనివారం నిర్వహించగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని 25 ఇంజినీరింగ్ కాలేజీలకు చెందిన 200 మంది అధ్యాపకులు హాజరయ్యారు. వివిధ అంశాలపై సదస్సు సాంకేతిక నిర్వహణ కమిటీ చైర్మన్ మైఖేలాంగ్, అధ్యక్షులు డాక్టర్ అమిత్‌కుమార్, సలహా బోర్డు సభ్యులు డాక్టర్ కె.రామకృష్ణ, అంతర్జాతీయ సంస్థ సెన్సార్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ అనిల్ రాయ్, హైదరాబాద్ సెక్షన్ చైర్మన్ అతుల్ నేగి, సింగపూర్‌కు ఆరోకియా ఆల్‌పేన్స్ వివరించారు. కో-ఆర్డినేటర్‌గా గుంటూరు సబ్ సెక్షన్ చైర్‌పర్సన్ డాక్టర్ లలిత వ్యవహరించగా వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, పరిశోధన, అభివృద్ధి విభాగం-కో ఆర్డినేటర్ డాక్టర్ శరత్‌కుమార్ పాల్గొన్నారు.

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

ఆర్‌విఆర్‌లో ముగిసిన ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

వ్యక్తి ఉన్నత జీవితానికి విద్యార్థి దశ కీలక ఘట్టం అని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. బీ.టెక్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులను స్వాగతిస్తూ కళాశాలలో నిర్వహిస్తున్న ఫ్రెషర్స్‌డే వేడుకలు శనివారం విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి. విద్యార్థులు వివిధ రకాల సినీ, దేశభక్తి గీతాల ఆలాపన, మిమిక్రీ, నృత్యాలతో అలరించారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ నాలుగేళ్ల చదువుల కాలంలో జీవితంలో మంచి ఉన్నత స్థాయికి ఎదిగేలా కష్టపడాలని సూచించారు. ఈ సమయంలో గడిపిన ప్రతి క్షణం జీవితంలో మంచి మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోవాలని, దానికి ప్రణాళికాబద్ధంగా సాగాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగ సంక్షోభం - మద్దతు ధరల చట్టం - ప్రభుత్వ విధానాలు

రాష్ట్ర సదస్సు చిత్రమాలిక

ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎగ్జిబిషన్‌లో పుస్తకాలను చూస్తున్న విజూకృష్ణన్

ఎఐకెఎస్ అధ్యక్ష కార్యదర్శులు అశోక్ ధావలే, హన్నన్‌మొల్లా అభివాదం

సదస్సులో ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన అభినందిస్తున్న లక్ష్మణరావు, లక్ష్మణరెడ్డి తదితరులు

ప్రజానాట్య మండలి కళాకారుల గీతాలాపన

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

సదస్సులో మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జొన్నా శివశంకర్, కంచుమాటి అజయ్‌కుమార్